


# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 12 నవంబర్ 2023 | పేజీలు:9


## ఎన్నికల ఏర్పాట్లను కట్టు దిట్టంగా అమలు చేయాలి




**భువనగిరి, నవంబర్ 11 (మనం న్యూస్):** సాధారణ ఎన్నికలు -2023 ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లాకు నియమితులైన ఎన్నికల పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ తెలిపారు. శనివారం నాడు ఆయన తనతో పాటు జనరల్ అబ్జర్వర్స్ .ఎన్.మహేశ్వరన్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో బృందాల పనితీరును సమీక్షించారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఎన్నికల నియమావళి అతిక్రమించకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో వి.ఎస్.టి., వి.వి.టి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్.ఎస్.టి. బృందాలు పకడ్బందీగా పనిచేయాలని, పారదర్శకతతో కూడిన ఎన్నికల నిర్వహణకై పాటుపడాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే. జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, చెక్ పోస్టుల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న భద్రతా చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఓ. అమరేందర్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# స్వలాభం కోసం...వెంపర్లాట

**అటు నుంచి ఇటు.....**

**ఇటు నుండి అటు**

- కొనసాగుతున్న పార్టీ పిరాయింపుల జోరు
- బిత్తరపోతున్న... ప్రజానీకం
- దిగువ శ్రేణి నాయకుల జంపింగులతో.... ఓటర్లు మారేనా
- పెట్టిన ఖర్చును రాబట్టుకునే పనిలో కొందరు ప్రజా ప్రతినిధులు



3లో




అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ..... రాజకీయరంగం రోజుకో మలుపు తిరుగుతుంది...... అన్ని పార్టీలలో క్యాడర్ ను కాపాడుకునే పనిలో పడ్డాయి.... ముఖ్యంగా సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రధాన పార్టీలు జంపింగులతో తలములకల వుతున్నాయి...... ఈనేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని ప్రకటించడంతో .... ఒక్కసారిగా రాజకీయ సమీకరణలు ఊపందుకున్నాయి..... ఒక పక్క ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో మరోవర్గం నేతకు చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం చేయి ఇవ్వడంతో చేసేదేమీలేక ఇండిపెండెంట్‌గా బరిలో దిగేందుకు తమ అనుచరగణంతో రంగం సిద్ధం చేసుకుంటున్నారు.... ఇదంతా ఒకెత్తైతే ప్రధాన పార్టీలలో తమ క్యాడర్‌ను రక్షించుకునేందుకు విశ్వప్రయత్నాలే చేస్తున్నారు.....

**సూర్యాపేట నవంబర్ 11 మనం ప్రతినిధిః**

## అభివృద్ధి సంక్షేమం చూసి ఓటేయండి

- కాంగ్రెస్ అసమర్థతకు కర్నాటకే నిదర్శనం
- 65 ఏండ్ల గోసకు 9సం. చరమగీతం పాడాం
- కాళేశ్వర జలాలతో పెన్‌పహాడ్ మండలం సస్యశ్యామలం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి





**పెన్‌పహాడ్ నవంబర్ 11 మనం న్యూస్ః** అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ప్రజలు ఓట్లు వేయ్యాలని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని అనంతారం, నాగులపాటి అన్నారం, నారాయణ గుడెం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 65 సంవత్సరాలు పాలించి ప్రజలను హరిగోస పెట్టిన పార్టీలు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సాగు, త్రాగు నీటిని అందించి జనం గుండెల్లో సిఎం మిగతా 2లో...

## ఎన్నికలలో అందరూ భాగస్వాములు కావాలి

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి...



**భువనగిరి, నవంబర్ 11 (మనం న్యూస్):** పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించబడే ఎన్నికలలో ఫబఅందరూ భాగస్వామ్యులు కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటింగ్ శాతం పెంచాలని జిల్లా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే కోరారు. శనివారం నాడు ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాకు నియమించబడిన జనరల్ అబ్జర్వర్ సి.ఎన్. మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ మిగతా 2లో...

## ఎన్నికల విధులలో అవగాహన కలిగి ఉండాలిః ఎస్పీ




**సూర్యాపేట నవంబర్ 11 మనం ప్రతినిధిః** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికల విధులలో పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విధుల నిర్వహణ లో పోలీస్ సిబ్బంది చేయవల్సిన, చేయకూడని విధివిధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యైన ప్రతి అధికారితో సమన్వయంతో మిగతా 2లో...

## ఎన్నికలలో అందరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టరు మీడియాతో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. పారదర్శకమైన, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అబ్జర్వర్స్ వచ్చారని, వివిధ స్థాయిలో జరిగే ఎన్నికల నిర్వహణను వారు పరిశీలిస్తారని, వారు నేరుగా ఎన్నికల కమీషన్ తో సంబంధాలు కలిగి వుంటారని తెలిపారు. జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజక వర్గాలైన ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగే కేంద్రాలు, భువనగిరి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలతో మొత్తం 566 పోలింగ్ కేంద్రాలు 401 లొకేషన్లల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత అక్టోబరు ఒకటవ తేదీ వరకు ఓటరు నమోదుకు అవకాశం కల్పించినందున యువ ఓటర్లు నమోదు అయ్యారని, 80 సంవత్సరాలు పైబడిన వయస్సు వారికి, దివ్యాంగులకు ఇంటి వద్ద నుండే ఓటు వేసేందుకు కమీషన్ అనుమతించినందున జిల్లాలో 12-%ణ% ఫామ్ ద్వారా 366 సీనియర్ సిటిజెన్స్, 284 మంది దివ్యాంగులు దరఖాస్తు చేశారని, వారికి ఇంటి వద్దనే ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకొంటామని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహిస్తున్న వారిలో ఇప్పటి వరకు 3912 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం 12-%ణ% ద్వారా దరఖాస్తు చేశారని, వాటిని నియోజక వర్గాల వారిగా పంపించడం జరుగుతుందని, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సి- విజిల్, ఓటింగ్ శాతం పెంచడంపై జిల్లా ఎన్నికల యంత్రాగం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఎక్కడైనా, ఎవరైనా నియమావళిని అతిక్రమిస్తే సి- విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని, వంద నిమిషాలలో ఫిర్యాదును పరిష్కరించడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో నిఘా బృందాలు పకడ్బందీగా పనిచేస్తున్నాయని, అంతే కాకుండా 1950 నెంబరుకు కూడా ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడినా మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు కావలసిన వాహనాలను కూడా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని, క్షేత్రస్థాయిలో స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటరు చైతన్యంపై, ఓటు విశిష్టతపై కళాబృందాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఈనెల 17 తేదీ సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నియమనిబంధనలను వివరించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సి.ఎన్. మహేశ్వరన్ ప్రతి రోజూ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్టేట్ ఛాంబర్లో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై వారిని కలవవచ్చునని, అంతే కాకుండా వారి మొబైల్ నెంబరుకు 8519942273 ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. అలాగే పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ 8977073601,ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ 8519944352 నెంబర్లలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఓ. అమరేందర్ పాల్గొన్నారు.

# స్వలాభం కోసం... వెంపర్లాట

**సూర్యాపేట నవంబర్ 11 మనం ప్రతినిధిః** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ..... రాజకీయరంగం రోజుకో మలుపు తిరుగుతుంది...... అన్ని పార్టీలలో క్యాడర్ ను కాపాడుకునే పనిలో పడ్డాయి.... ముఖ్యంగా సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రధాన పార్టీలు జంపింగులతో తలములకలవుతున్నాయి...... ఈనేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని ప్రకటించడంతో .... ఒక్కసారిగా రాజకీయ సమీకరణలు ఊపందుకుంన్నాయి..... ఒక పక్క ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో మరోవర్గం నేతకు చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం చేయి ఇవ్వడంతో చేసేదేమీలేక ఇండిపెండెంట్‌గా బరిలో దిగేందుకు తమ అనుచరగణంతో రంగం సిద్ధం చేసుకుంటున్నారు.... ఇదంతా ఒకెత్తైతే ప్రధాన పార్టీలలో తమ క్యాడర్‌ను రక్షించుకునేందుకు విశ్వ ప్రయత్నాలే చేస్తున్నారు.....ఇందులో భాగంగా ప్రధాన పార్టీల్లో కొనసాగుతున్న నాయకులకు గాలం వేసే పనిలో ఆయా పార్టీలు నిమగ్నమయ్యాయి..... ఇప్పటికే స్థానిక ప్రతినిధులతో రహస్య బేటీలు, నైట్ దావతులు నిర్వహిస్తు తమ పార్టీలోకే రావాలంటు బేరసారాలు చేస్తు మభ్యపెడుతున్నారు... మరోపక్క దిగువశ్రేణి కార్యకర్తలు ఏ పార్టీలోకి జంపు చేద్దామనే సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది...... మరి ముఖ్యంగా అధికార బిఆర్ఎస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్ష హస్తం పార్టీతో పాటు ఇటీవల బహుజన నినాదంతో పోటికి సై అంటు రంగంలోకి దిగిన బిఎస్పీ అభ్యర్థి సైతం ఇతర పార్టీల నుండి చేర్చుకునే విషయంలో ప్రధాన పార్టీలకు తానేమి తీసి పోననే విధంగా పిరాయింపులు జోరును కొనసాగిస్తు వస్తున్నారు..... ఇలా అన్ని పార్టీలలో ఇదే తంతు నడుస్తుంది..... దీనికి ప్రధాన కారణం లక్షల్లో చేతులు మారటమేననేది జగమేరిగిన సత్యం, ఇన్ని సంవత్సరాలుగా ఒకే పార్టీలో కొనసాగుతున్న నేతలకు ఇప్పుడు తమ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తు పక్క పార్టీల వైపు మొగ్గు చూపడానికి బలమైన కారణం ఇప్పటివరకు తాము పెట్టిన లక్షల రూపాయాలను ఎలాగైన రాబట్టుకునేందుకు ఇదేఅధునుగా భావించి తమ స్వలాభంకోసం పార్టీలు మారుతువస్తున్నారు.... అయితే స్థానిక ప్రజలు వీటన్నింటిని నిశితంగా గమనిస్తు తమకు పార్టీలకు అతీతంగా ఎవరు మేలు చేస్తారో వారినే ఎన్నుకునేందుకు మొగ్గుచూపుతామని కొందరు ఓటర్లు భాహటంగానే చెప్పుకొస్తున్నారు..... మరికొన్ని చోట్ల నాయకులు మారిన ఓటర్లమైన తాము మారేదేలేదని సామాన్య ప్రజానీకం చెప్పుకొసు‌్తన్నారు..... కొన్ని వార్డులలో సైతం ఇదే విషయాన్ని ఆ వార్డు ప్రజాప్రతినిధికి భాహటంగానే చెబుతున్నా రు...... అయిన ఇతర పార్టీలో డబ్బుల ఆశ చూపడం తో అటువైపు కొందరు పదవి కట్టబెట్టిన పార్టీని ప్రజా ప్రతినిధులను అమ్ముడుపోయేలాచేస్తుంది, మరికొందరు భవిష్యత్‌లో తాము మారిన పార్టీలో పదవి దక్కుతాయనే ఆశతో జంపింగ్‌కు సిద్ధపడుతున్నారు....... ఇదంతా గమనిస్తున్న జనం నవ్విపోదురు గాక నాకేమి సిగ్గుఅన్న చందంగా పార్టీల వ్యవహారా లను చూసి జనం ముక్కున వేలువేసుకుంటున్నారు.....

**స్థానిక ఓటర్లు మారేనా.......?**

పేట నియోజకవర్గంలో గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులు ఇటీవల వరుసగా పార్టీ పిరాయింపులపై ప్రజల్లో జోరుగా చర్చ కొనసాగుతుంది..... స్వలాభం కోసం పార్టీని వీడుతున్న నాయకుల తీరును చూస్తున్న స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు..... మరికొం దరు పార్టీ నాయకుడు పోయిన ఓటర్లు మారే ప్రసక్తేలేదనే వాదనను అక్కడక్కడ జనం గట్టిగా వ్యక్తబరుస్తున్నారు.....

## అభివృద్ధి సంక్షేమం చూసి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

కేసిఆర్ నిలిచారని అన్నారు. 6 గ్యారెంటీలని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటకలో పరిస్థితి ఏంటో ప్రజలకు చెప్పాలని తెలిపారు. ఇచ్చిన హామీలను వందశాతం నేరవేర్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 5 సం. పాలించే వ్యక్తులను ఎన్నుకోవడంలో ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయ్యాలని అన్నారు. మరోపార్టీ బిజెపి, ఆ పార్టీ పాలిత రాష్ట్రాలలో రైతుబంధు, బీమా, 24 గం. విద్యుత్, కళ్యాణ లక్ష్మి, వంటి సంక్షేమ పథకాలను ఎందుకు తెలేదో సమాధానం చెప్పాలని అన్నారు. నేటికి ఆయా రాష్ట్రాలలో వృద్ధాప్య పెన్షన్‌ను రూ. 400లే చెల్లిస్తున్నారని, అనేక రంగాలలో తెలంగాణనే నెంబర్‌వన్‌గా నిలిచిందని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయాన్ని ప్రజలుకట్టబెడితే ఇచ్చిన మ్యానిఫెస్టో ప్రకారం రూ. 400 గ్యాస్‌సిలిండర్, భాగ్యలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 3000, ఆసర పెన్షన్ రూ. 5000, దివ్యాంగులకు రూ. 6000 పెన్షన్ అందిస్తామని, అలాగే అన్నపూర్ణ పథకం కింద ప్రతి రేషన్‌కార్డు దారుడికి సన్నబియ్యం అందిస్తామని, సూర్యాపేట డ్రైపూట్ పారిశ్రామిక హబ్‌గా ఏర్పాటు చేసి యువతకు ఉపాధికల్పిస్తామని అన్నారు. హస్తం పార్టీతో పేదలకు ఒరిగిందేమిలేదని కేవలం ముఖ్యమంత్రి కుర్చీ కోసమే కొట్లాడుకోవడమే తప్ప ప్రజలకు చేసేదేమి ఉండదని పేర్కోన్నారు. అలాంటి పార్టీకి ఓటు వేయడమంటే ఆకలి మీదనున్న తోడేలు గొర్రెల మందపై పడటమే అన్నారు. పేట నియోజకవర్గ ప్రజలు మూడవసారి ఆశీర్వదించి తనను అసెంబ్లీ పంపిస్తే అనుకున్న పద్దతిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం వివిధ పార్టీల నుండి మంత్రి సమక్షంలో పలువురు బిఆర్ఎస్ కండువ కప్పుకున్నారు.

## ఎన్నికల విధులలో అవగాహన కలిగి ఉండాలిః ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

కలిసి పని చేయాలని, పారామిలిటరీ సిబ్బందిని ప్రణాళిక బద్ధంగా నిబంధనల మేరకు ఎన్నికల విధుల్లో నియమించాలని, అనుమతిలేని వారిని, గుర్తింపులేని వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతిని ఇవ్వకూడదని, స్థానికేతరులు ఎన్నికల ముందు రోజునుండి గ్రామాలలో సంచరించ కుండా ముందస్తు నిఘా ఉంచాలని, సిసి కెమెరాలను పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, ఈవిఎంలను తరలించే ముందు రక్షణ కల్పించాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌పై పూర్తి నిఘా ఉంచాలని, అనుచిత పోస్టులు, ప్రవర్తన చేసినవారిపై కేసులు నమోదు చేయాలని, సోషల్‌మీడియా మానిటరింగ్ సెల్, ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, సోషల్ మీడియా పూర్తి నిఘా ఉంటుందని, అన్ని పోలింగ్ మార్గాల్లో పటిష్ట బందోబస్తు ఉంటుందని, సంబంధిత అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల లోపు ఓటర్‌నుమాత్రమే అనుమతించాలని, భారీకెడ్‌లను ఏర్పాటు చేయాలని, అక్రమ మద్యం, నగదు ర వాణా, ఇతర విలువైన వస్తువుల రవాణా బహుమతుల ప్రలోభాలను నిరోధించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన , ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ నాగేశ్వ్రరావు, డివిస్పీ నాగభూషణం, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిక

### సంబండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి గొప్ప సీఎం కేసీఆర్



**కోదాడ, నవంబర్11(మనం న్యూస్)ః** సంబండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన గొప్ప సీఎం కేసీఆర్‌ని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ నుంచి 200మంది నాయకులు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్‌ని తెలిపారు. సీఎం కేసీఆర్‌ని ముడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు పట్టుద లతో ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇంకా అభ్యర్థులు దొరకడం లేదని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మ్యాని ఫెస్టోని రాష్ట్ర ప్రజలందరూ స్వాగతీస్తు న్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తలకు ప్రత్యేక స్థానం కల్పిస్తామని తెలిపారు. అందరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు

# బీజెపిని ఓడించాలిః సిపిఎం

**తుంగతుర్తి నవంబర్ 11 మనం న్యూస్ః** రాష్ట్రంలో మతతత్వ బిజెపిని ఓడించి వామపక్ష అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ మండల, జిల్లా కమిటీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎన్నికలు రాగానే ప్రజలవద్దకు వచ్చి ఆచరణసాధ్యంకాని హామీలు ఇచ్చి నాయకులు మోసం చేస్తున్నారని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీలకే మద్దతు పల కాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట గోపి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, సత్యం, ఉప్పలయ్య, శ్రీను, ఏక లక్ష్మి, యాదగిరిరావు, భాస్కర్, కుమార్, తదితరులు పాల్గోన్నారు.



# నిరుద్యోగుల జీవితాలతో కేసిఆర్ చెలగాటం:వట్టె

**సూర్యాపేట టౌన్ నవంబర్ 11 మనం న్యూస్:** నిరుద్యోగుల జీవితాలతో సిఎం కేసిఆర్ తీవ్ర అన్యాయం చేశారని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సాక్షర భారతి కోఆర్డీనేటర్లు, కంటివెలుగు ఆప్టోమ్‌లు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటికి ఒక ఉద్యోగం ఇస్తానని చెప్పి మోసం చేశారని, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని చెప్పి వాటి గురించి పట్టించుకునే నాథుడే



కరువయ్యాడని, లక్ష ఉద్యోగాల నియామకాలు చేపడతామని నిరుద్యోగులను మోసం చేశారని, మంత్రి జగదీష్‌రెడ్డి నాగారంలో 100 ఎకరాలు కొనుగోలు చేశారని ఆరోపించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వేలకోట్ల రూపాయాలు సంపాధించుకున్న పేద ప్రజల అభివృద్ధి కోసం ఏమి చేయలేదని అన్నారు. నిరుద్యోగులంతా ఏకమై బహుజన పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలాబాయి లింగనాయక్, చాంద్‌పాషా, మిడతనపల్లి సురేష్, వెంకట్, లక్ష్మయ్య, శ్రీను, బాలకోటి, కొమరయ్య, కృష్ణ, మధు, సరిత, రవి, సునీత పాల్గొన్నారు.

# ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు





**చింతలపాలెం/గరిడేపల్లి,నవంబర్11,మనంన్యూస్:** మండల పరిధిలోని రేబల్లే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్యనాయకులు వారి అనుచరులతో కలిసి శనివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ వస్తుందని ఎన్నికల మ్యానిఫెస్ట్ 6గ్యారంటీ పథకాలను ప్రజలలోకి విసృత్తంగా తీసుకెళ్ళాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ ఇంచార్జ్ కో ఆప్షన్ మెంబర్ చల్లా రాజశేఖర్‌రెడ్డి, అతిరాజు, నర్సింహరావు, లక్ష్మీనారాయణ,గోపి, భాస్కర్, నాగరాజు, అనీల్, తమ్మారం గ్రామానికి చెందిన యరబోలు అంజిరెడ్డి, వారి అనుచరులు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో.....** మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తుల శనివారం ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ 6గ్యారంటీ పథకాలను గడగడపకు తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా మరోసారి ఆశీర్వదించండి

**తుంగతుర్తి, నవంబర్11(మనం న్యూస్):** తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ శనివారంఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి మండలంలోని ఏనుకుంటతండ, మానాపురం, రావులపల్లితండ, బాపనబాయితండ, గొట్టిపర్తి, వెంపటి, కాశితండ, సింగారంతండ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌దేనని సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేయాలని తుంగతుర్తి అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత తనదేనని మరోసారి గెలిపించాలని కోరారు. తెలంగాణలో పండించిన పంటను ఐకేపీ సెంటర్ల ద్వారా మన ఇంటి ముందునే కొనుగోలు



చేస్తున్నారంటే అది కేసీఆర్ ఘనతేనని తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సిసి రోడ్లు వేసిన ఘనత కేసీఆర్‌దేనని గత పాలకుల నిర్లక్ష్యం వలన తుంగతుర్తి ప్రాంతం విద్యా, వైద్య, రవాణా, వ్యవసాయ మొదలగు అన్ని రంగాలలో వెనకబడమే కాకుండా కక్షలతో రౌడియిజంతో ఈప్రాంతం రక్తపుటేరులను పారించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని తెలిపారు. రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు అందించడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డిసిసిబి ఛైర్మన్ గుడిపాటి సైదులు, మాజీ వ్యవసాయ కమిటీ ఛైర్మన్ పులుసు యాదగిరిగౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి.యం కేసీఆర్ సభా స్థలిని పరిశీలించిన,ఎన్నికల ఇంచార్జి

**హాలియా నవంబర్11(మనం న్యూస్):** సి.యం కేసీఆర్ సభా స్థలిని పరిశీలించిన,ఎన్నికల ఇంచార్జి, నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం..... హాలియా పట్టణ కేంద్రం.... డి.వి.కె రోడ్డు అనుముల వద్ద..... ఈనెల 14వ తేదీన సీఎం కేసీఆర్ గారి నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే నాగార్జునసాగర్ బి.ఆర్.యస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ గారితో కలిసి సభాస్థలిని మరియు పనులను పరిశీలించిన.... లిబినాగార్జునసాగర్ బి.ఆర్.యస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్, నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి గారు.బిలి వీరితోపాటు..... మాజీ అబ్కాబ్ చైర్మెన్ యడవల్లి విజయేందర్ రెడ్డి,జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,అనుముల యం.పి.పి సుమతి పురుషోత్తం,పార్టీ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసిన సర్పంచ్‌లు



**తిరుమలగిరి నవంబర్ 11 మనం న్యూస్:** మండల పరిధిలోని రెండు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు శనివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేశారు. పార్టీని వీడిన వారిలో మామిడాల, జలాల్‌పూరం సర్పంచ్‌లు కర్ణాకర్, వెంకన్న, మహేష్, కిస్టునాయక్, రేణుక, సోమన్న, ఆశోక్, రఘునందన్, రేణుక, దాచేపల్లి వెంకన్న, అంజయ్య, శ్రీనివాస్, మధుకర్, నవీన్, నాగరాజు,సంపత్, వీరితో పాటు మరో ముప్పై మంది కార్యకర్తలు పార్టీని వీడారు.

## బలహీన వర్గాలు ఏకమై స్థానికేతరులను తరిమికొడదాం



**తిరుమలగిరి నవంబర్ 11 మనం న్యూస్:** బడుగుబలహీన వర్గాలంతా ఏకమై స్థానికేతరుని తరిమికొడదామని కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల శామ్యుల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధి ప్రత్యేక రాష్ట్రంగా ఇచ్చిందని, అందుకు కాంగ్రెస్‌కు కృతజ్ఞతగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దళితుల సొమ్ము వారికి చెందేవిధంగా చర్యలు తీసుకుంటామని, నియోజకవర్గంలో దళిత బంధు పథకంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు. రైతుబంధు బడా వర్గాలకు ఇవ్వడం కోసమే పెట్టిన పథకమని, తాను బిఆర్ఎస్ పార్టీని ఊరురా స్థాపించి నాయకులను, కార్యకర్తలను పోగు చేశానని, ఉద్యమకారుడిగా ఉన్న తన కు అన్నిచోట్ల అవమానం చేశారని, కాంగ్రెస్ పార్టీ ఆదరించి ఉద్యమకారున్ని గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ సమావేశంలో స్టార్ కాంపెనర్ తీన్మార్ మల్లన్న, చిర ంజీవి, యుగేంధర్, నరేష్, రాజయ్య, జమ్మిలాల్, వీరేష్, అంబేద్కర్, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఎత్తు పీటలు బహూకరణ



**హుజూర్‌నగర్,నవంబర్11,మనంన్యూస్:** హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వట్టికూటి వెంకటేశ్వర్లు-పద్మ దంపతులు పవిత్ర కార్తీక మాసంలో శివాలయంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం శనివారం ప్లాస్టిక్ ఎత్తు పీటలను బహూకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, ప్రధాన అర్చకులు రవి, బెల్లంకొండ రమేస్, వట్టికూటి మహేష్, యరగాని సత్యం, దొడ్డా శివ, రాము, సాయి, సిద్దు, మధు, గురవయ్య, భక్తులు పాల్గొన్నారు.

## కోదాడ గడ్డపై సింహం గుర్తు జెండా ఎగరవేస్తా

**- 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోసుకుతిన్నాయి**
**-అధికారంలోకి రాగానే ప్రతి గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తా:దాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్**



**కోదాడ,నవంబర్ 11మనం న్యూస్:** గత 60 ఏళ్లగా కాంగ్రెస్ పార్టీ గత సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుక తిన్నాయని ఏఐఎఫ్‌బి కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు.ఇంటింటా ప్రచారంలో భాగంగా శనివారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట, నెమలిపురి, రెడ్లకుంట, కూచిపూడి తండా, కూచిపూడి, గణపవరం, ఎర్రవరం,రామలక్ష్మి పురం,బీక్యా తండా, తొగర్రాయి, అడ్లూరు, గుడిబండ పర్యటించిన అంజి యాదవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు పొలాలు నీరు లేక ఎండిపోతున్న పట్టించుకునే నాథుడు లేకపోగా అదే రైతుల ఓట్లు అడగటానికి మాత్రం అధికార ప్రతిపక్ష నాయకులు వారి వద్దకు వస్తున్నారని అన్నారు.ఈ మధ్యకాలంలో కురిసిన అకాల వర్షాలకు రైతుల పంటలు కింద పడిపోయి పంట నష్టం జరిగినది ఇప్పటికీ సంబంధిత అధికారులు వచ్చి పంట నష్ట అంచనా వేయకపోవడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదు గత పది సంవత్సరాల లో టిఆర్ఎస్ పార్టీ చేయకపోగా ఉన్నదంతా దోసుకు తిన్నారని అన్నారు ఇకనైనా అలాంటి నాయకులకు పార్టీలకు బుద్ధి చెప్పి యువకుడిని విద్యావంతుడిని మీయొక్క సమస్యలను నిరంతరం చూస్తున్న వ్యక్తిని నా సింహం గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. నేను గెలిచిన మరుక్షణమే ప్రతి గ్రామంలో పిల్లలు ఉచితంగా పోటీ పరీక్షలకు చదువుకోడానికి అవసరమైన పుస్తకాలు,గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు బాసటగా నిలుస్తున్న కేసీఆర్ సర్కారు



**యాదగిరిగుట్ట నవంబర్ 11 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 2వ వార్డులో ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని, గడప గడపకు ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు అక్షయ్ రెడ్డి .ఈ సందర్భంగా అక్షయ్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా ఆదరణ కరువై చేయూత లేక ఆగమైన కులవృత్తులకు రాష్ట్ర సర్కారు అండగా నిలుస్తున్నది. సమైక్య పాలనలో పూర్తిగా వివక్ష ఎదుర్కొన్న రజకులు, నాయీబ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నది. లాండ్రీషాపులు, సెలూన్లకు నెలకు 250 యూనిట్లు ఉచితంగా కరంటు ఇస్తూ ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తుదన్నారు. రజకుల సంక్షేమానికి ప్రభుత్వ పెద్దపీట వేస్తున్నదని. రజకులతో పాటు నాయీ బ్రాహ్మణులకు 150యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వమని కోరితే 250యూనిట్లు మంజూరు చేయడం గొప్ప విషయమని. వృత్తిదారుల అభివృద్ధి పట్ల కేసీఆర్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో ఇట్టే తెలిసిపోతుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేస్తున్న కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని అన్నారు. ఆలేరు నియోజకవ ర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అన్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత, డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకుంటూ ప్రజల కోసమై పని చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమ పాలన అందించడమే కేసీఆర్ లక్ష్యం

**- పైళ్ల శేఖర్ రెడ్డి**
**- కాంగ్రెస్ లో గ్యారెంటీ లేని నాయకులు గ్యారంటీ లేని పథకాలు**
**-ముఖ్యమంత్రి సీటు కోసం 20 మంది కాంగ్రెస్ నాయకులకు మధ్య పోటీ**
**- గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం చేస్తే 50 ఏళ్లలో ఏం చేశారని ప్రజలు నిలదీయాలి**
**- పేద ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం**
**- దళిత బంధు రాలే అని ఎవరు ఆందోళన చెందవద్దు ప్రతి ఒక్కరికి దళిత బందు వస్తుంది**





**భూదాన్ పోచంపల్లి,నవంబర్ 11(మనం న్యూస్):-** మండల పరిధిలోని అంతమ్మగూడెం,దోతి గూడెం, దంతూరు, వంకమామిడి,సల్లోని గూడెం,ధర్మోజి గూడెం శివారెడ్డిగూడెం,జలాల్ పూర్ ,మెహన్ నగర్ వివిధ గ్రామాలలో భువనగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి పర్యటించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలు గ్రామాల్లో సంతోషంగా ఉండాలి అంటే కెసిఆర్ ప్రభుత్వం అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రతి ఒక్క ఇంట్లో ప్రభుత్వ సంక్షేమ పథకమైన దళిత బంధు, బీసీ బందు, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, ఆరోగ్యశ్రీ,వృద్ధాంత, పింఛన్లు, రైతు బీమా, రైతు రుణమాఫీ పొందారని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ వస్తే రాష్ట్రంలో రావణ రాష్ట్రంగా మారుస్తారని 50 సంవత్సరాలు పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమని 9 సంవత్సరాల లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రి సీటు కోసం కాంగ్రెస్ పార్టీలో 20 మంది పోటీ పడుతున్నారని వారి పాలన సుస్థిర పాలన కాదు అని ఎట్టి పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో పర్యటిస్తే మీ పాలనలో ఏమి అభివృద్ధి చేశారు అని ప్రజలు నిలదీయాలని, తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు ప్రతి ఒక్కరికి చేరుతుందని దళిత బంధు రాలే అని ఎవరు అధైర్య పడకుండా ఉండాలని వచ్చేది మన ప్రభుత్వమే కనుక ప్రతి ఒక్క ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని హైట్రిక్ మెజార్టీతో నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో రైతు సమయమైన సమితి జిల్లా కన్వీనర్ కొలువులపల్లి అమరేందర్ ,ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి,జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైసీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్ రెడ్డి, రైతు సమయమైన సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాటి సుధాకర్ రెడ్డి ,చిలువేరు బాల నరసింహ, సర్పంచుల పూర్వ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి మార్క్ ఎంపీటీసీల పురం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పగిళ్ళ సుధాకర్ రెడ్డి ,ముత్యాల మైపాల్ రెడ్డి,సర్పంచులు సర్పంచులు వసపరి పారిజాత మహేష్ పగిళ్ల స్వప్న రాంరెడ్డి, దోటి కుమార్ యాదవ్ కోట అంజిరెడ్డి పీసర్ల మంజుల మైపాల్ రెడ్డి, పర్ని రజిత మల్లారెడ్డి, కంటే రాములుయాదవ్, ఉప సర్పంచ్లు ముద్ద మల్లయ్య ఆర్ల లింగస్వామి కాటంరాజు సరసాని నర్సిరెడ్డి బైరు బాలరాజు,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దు శ్రీశైలం,వలమల సత్యనారాయణ, కాసుల చిన్నసత్తయ్య, కొయ్యడ శ్రీనివాస్ , తో పాటు నాయకులు మందాడి మహేందర్ రెడ్డి,గుమ్మి నరేందర్ రెడ్డి,ముద్దం సత్యం యాదవ్,గోరుగంటి ముత్యాలు, సురివి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ శ్రేణులపై నాకు పూర్తి నమ్మకం ఉంది
- బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





**హుజూర్‌నగర్,నవంబర్11,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అనసూర్య గడ్డిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్, గరిడేపల్లి, మేళ్ళచెర్వుకు చెందిన వివిధ పార్టీల ముఖ్యనాయకులు వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... పార్టీ శ్రేణులపై పూర్తిస్థాయిలో నాకు నమ్మకం ఉందని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో బూత్ ల వారిగా ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలలోకి విసృత్తంగా తీసుకెళ్ళాలన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చేలా బూత్ కన్వీనర్లు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్యనాయకులు, కార్యకర్తలు, బూత్‌కన్వీనర్లు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



- హుజూర్‌నగర్ మండలంలో పిల్లుట్ల రఘు ప్రచారం
- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు

# ఆవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**హుజూర్‌నగర్,నవంబర్11,మనంన్యూస్:** ఆలిండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ తరుపున సింహాం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శనివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఒక్కసారి మీ బిడ్డగా ఆశీర్వధించి ఆవకాశం ఇస్తే హుజూర్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఓజో ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని స్థానికుడినైన తనను మీ బిడ్డగా గుర్తించి సింహాం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్వడ్ బ్లాక్ పార్టీ నాయకులు, ఓజో ఫౌండేషన్ టీం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

**- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**





**యాదగిరిగుట్ట, నవంబర్ 11 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని అవే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని టెస్కా ఫైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్టలోని గొంగిడి నిలయంలో మైనారిటీ యువకులు, యాదగిరిగుట్ట ఆటో కార్మికులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమని దేశం చూపు తెలంగాణ వైపు ఉన్నదని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని లేకుంటే గోసపడతామని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు ఉచిత విద్యుత్తు రైతు బంధు రైతు బీమా నాణ్యమైన ఎరువులు యువతులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద 1,00,116 రూపాయలు బాలింతలకు కేసీఆర్ కిట్టు, మిషన్ భగీరథ మిషన్ కాకతీయ రైతుబంధు దేశానికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్. రైతు సమితి జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు పాపట్ల నరహరి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పేరుతో బిజెపి బీఆర్ఎస్ కుట్రలు

**- రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ఓడించాలి**

**-తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు జిల్లా నాయకులు లింగమయ్య**



**నల్గొండ -నవంబర్ 11 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ విషయంలో భారతీయ జనతా పార్టీ, భారతీయ రాష్ట్ర సమితి రెండు పార్టీలు కూడా వారి స్వార్ధ రాజకీయాల కోసం ఉమ్మడిగా దళితులను విడదీయడానికి ఓటు బ్యాంకు రాజకీయల కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెస్తూ, మరొక్క సారి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నాయి..దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సి వర్గీకరణ జరపడం సాధ్యం కాదని తీర్పు ఇచ్చినప్పటికీ బి జె పి , బి ఆర్ యస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని యావత్ తెలంగాణా మాల జాతి రేపు నవంబర్ 30న, జరగనున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను చిత్తుగా ఓడించి మాలలు సత్తా చాటనున్నారని రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ కూడా వర్గీకరణ విషయాన్ని తెరపైకి తెచ్చినా కూడా తగిన గుణపాఠం చెబుతామని నల్లగొండ జిల్లా మాల మహానాడు నుండి హెచ్చరిస్తున్నాం.అదే విధంగా సాక్షాత్తు దేశ ప్రధాని హోదాలో ఉన్నటువంటి నరేంద్ర మోదీ గారు ఎస్సి వర్గీకరణ సభకు హాజరు కావడం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అగౌరపరచడమేనని తెలియజేస్తు న్నాం. దేశ చరిత్రలోనే ఒక ప్రధాని హోదాలో ఉన్న వ్యక్తి కేవలం తమ పార్టీల ఓటు బ్యాంకు రాజక ీయాల కోసం, ప్రత్యేకంగా కుల సభలకు హాజరు కావడం మోడీ గారి తన దిగజారిన రాజకీయాలకు నిదర్శనం... ఇక నుండైన అన్ని రాజకీయ పార్టీల నాయకులు సుప్రీం కోర్టు తీర్పును గౌరవించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు జాతీయ నాయకులు కంచి మధు, రాష్ట్ర నాయకులు మీసాల నరహరి, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాయకులు చింతపల్లి లింగమయ్య, గండమల్ల జయచందర్, రెడ్డి మల్ల రవి, చింత పల్లి బాబు రావు, శ్రీనివాస్, మాల మహానాడు కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

# టిఆర్ఎస్,కాంగ్రెస్ రెండు దొంగ పార్టీలు

**-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదిత**



**నాగార్జునసాగర్ నవంబర్ 11మనం న్యూస్**పది సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో పూర్తిగా విఫలమైందని, ఈ పది సంవత్సరాలలో కేసిఆర్ తన కుటుంబ పాలనతోనే రాష్ట్రాన్ని దోచుకోవటం జరిగిందని, అదేవిధంగా జానారెడ్డి ఐదు దశాబ్దాలుగా మంత్రి గా అధికారంలో ఉండి ఈ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని నాగార్జునసాగర్ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదిత అన్నారు. ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగార్జునసాగర్ లోని ప్రతి వీధి తిరుగుతూ ప్రస్తుత టిఆర్ఎస్, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరులోని లోపాలను ఎత్తి చూపి ప్రసంగించారు. ఆయా కాలనీల్లో కలియ తిరుగుతూ బీజేపీకి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ విధంగా ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందుకు వచ్చే టిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. హిందూ,ముస్లింల మధ్య భేదభావం సృష్టించి ఈ రెండు పార్టీలు ఓట్లు పొందాలని చూస్తున్నాయని ,ముస్లింల సంక్షేమం కోసం నరేంద్రమోడీ కట్టుబడి ఉన్నారని గుర్తు చేశారు. కుల,మతాలకతీతంగా యావత్ భారతదేశాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ఏకైక నాయకుడు నమో అని గుర్తు చేశారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తీసుకు వచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అందుకు ఒక్కఅవకాశం ఇవ్వాలని అన్నారు.

# గ్రామ గ్రామాన హారతులతో ఘనస్వాగతం పలికిన ఆడపడుచులు

**- ప్రియదర్శిని అక్కున చేర్చుకున్న ఆడపడుచులు**

**- వృద్ధాప్యంలో కూడా ఇంటికి వచ్చిన ప్రియదర్శిని ఆకలి తీర్చిన అవ్వ.**

**- ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా**

**- మేడి ప్రియదర్శిని నార్కట్‌పల్లి మండలంలో బీఎస్పీ జోరుగా ప్రచారం**



**చిట్యాల, నవంబర్ 11(మనం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే మేడి ప్రియదర్శిని ఎన్నికల ప్రచారంలో భాగంగా నార్కట్ పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో భాగంగా బెండల్ పహాడ్, పెద్దబావిగూడెం, పెరుమాండ్ల బావి, బజాకుంటా గ్రామాలలో ప్రచార నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ లు మారాలంటే, అర్హులైన నిరుపేద దళితులకు ఎకరం భూమి పంచాలంటే, చదువుకునే నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే, గిరిజన బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్,మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్,జైచందన్, జె.శ్రీనివాస్,మల్లేష్, వినయ్, మహేష్, మల్లికార్జున్ బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించిన నకిరేకంటి మొగిలయ్య



**చిట్యాల, నవంబర్ 11(మనం న్యూస్ ):** ప్రచారాన్ని ప్రారంభించిన నకిరేకంటి మొగిలయ్య భారతీయ జనతా పార్టీ నకరేకల్ నియోజకవర్గం అభ్యర్థి నకరికంటి మొగులయ్య శనివారం నార్కట్పల్లి మండలంలోని చెరువుగట్టు క్షేత్రంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని మరియు ప్రచార రథాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వెంకన్న, అయితేగోని అనిత, తాటిపాముల శివకృష్ణ కొరివి శంకర్ యానాల శ్రీనివాసరెడ్డి, పల్సశ్రీను, రాచకొండ గోపి, జిల్లా డాకయ్య, వనం అంజయ్య, అక్కినపల్లి సైదులు, బట్టి రమేష్, సుదర్శన్, దావను అజయ్, ముగ్గు నరసింహ, పాల్వాయి భాస్కరరావు, నడింపల్లి శ్రవణ్ కుమార్, పసల సైదులు మునుగుంట్ల గణేష్ తరాల శ్రీనివాస్ వనం శంకర్, పిట్టల నాగన్న, ముంత నరసింహ, కల్లూరు కార్తీక్, పుల్ల రాజేందర్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరేశంను గెలిపించాలని కోరుతూ ప్రచారం



**చిట్యాల, నవంబర్ 11(మనం న్యూస్):** చిట్యాల మున్సిపాలిటీలోని ఇందిరా నగర్ లో కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం, ఇందిరానగర్ కాలనీలోని ఎల్లమ్మ గుడి వద్ద పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. కరపత్రాలు, డోర్ పోస్టర్లను ఓటర్లకు పంచుతూ చెయ్యి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ స్వామి, బోడ శ్రీనివాస్, బూడిద చంద్రశేఖర్, దేశపాక రాజేష్, చిత్రగంటి యాదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జిట్టా బిక్షం ప్రచారంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి,నవంబర్11(మనం న్యూస్):**-మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం కొనసాగింది ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలు సంక్షేమంగా ఉండాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం చాలా ముఖ్యమని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం లోకి రాగానే వెంటనే అమలు పరుస్తారు అని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పి ఎస్ పి వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు ఈ కింది నెంబర్లకు చేయగలరు



116
**కోదాడ నవంబర్ 11మనం న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు -2023 లో భాగంగా 90-కోదాడ నియోజక ఎన్నికల పర్యవేక్షణ అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది .సాధారణ పరిశీలకులుగా డాక్టర్. కోసిగన్ ఐఏఎస్,వ్యయ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్ ఐఆర్ఎస్ను నియమించడం జరిగింది. పై అధికారులు ఎన్నికలు ముగిసేవరకు స్థానిక అర్%డ%బి గెస్ట్ హౌస్ నందు అందుబాటులో ఉండనున్నారు.స్థానిక ప్రజలు ఎన్నికలకు సంబందించిన ఎటువంటి ఫిర్యాదులు చేయదలచిన 24ఐ7 ఇద్దరు అధికారులు అందుబాటులో ఉండనున్నారు.కావున ఎటువంటి ఫిర్యాదులు చేయదలచిన వారు నేరుగా కానీ మొబైల్ ద్వారా కానీ సంప్రదించగలరు అని 90-కోదాడ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలియజేశారు.

సాధారణ పరిశీలకులు - డాక్టర్ కౌసిగన్
మొబైల్ నెంబర్ - 9182324079
వ్యయ పరిశీలకులు - ప్రమోద్ కుమార్
మొబైల్ నెంబర్ -8522996876

## మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్



**గుండాల, నవంబర్, 11,మనం న్యూస్:** గుండాల, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ రోజు మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పరిపాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆరోపించారు శనివారం రోజున మండలంలోని వస్తా కొండూర్ పెద్ద పడిశాల తురకల షాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల జనుల సమ్మెతో విద్యార్థుల ఆత్మ బలిదానాలతో చలించిపోయిన సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ సామాన్య ప్రజలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు రాష్ట్రంలో విద్యార్థులకు ఉద్యోగాలు లేవు కొత్త రేషన్ కార్డులు లేవు గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవు విద్యుత్ చార్జీలు ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెరిగాయని ప్రజలు గమనించి టిఆర్ఎస్ పార్టీని గద్దె దించి బడుగు బలహీన వర్గాల ప్రజలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో సాధ్యమవుతుందని తెలిపారు ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి ఎంపీటీసీ కొరనే నరేష్ సుదగాని రామచంద్రు కొనపర్తి భాస్కర్ ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



**గుండాల, నవంబర్, 11,మనం న్యూస్:** గుండాల, అభివృద్ధిని ప్రజలు చూసి బిఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగొంగిడి సునీతను ఆశీర్వదించాలని ఆమె కూతుర్లు అంజనీ కుమారి హర్షిత రెడ్డి ప్రజలను కోరారు శనివారం రోజున మండలంలోని వెల్మజాల అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి పరిచారని మరోసారి ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి పరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

**- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వాళ్లకి అవకాశం ఇవ్వండి...**

**- కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో కుంభం**

**భువనగిరి, నవంబర్ 11 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని రాయగిరితో పాటు పలు గ్రామాలలో శనివారం నిర్వహించిన ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఓటర్లతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికీ స్థానిక మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్కరికి వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదినరెళ్ల నుండి కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేసారని, ప్రతీ ఇంటికి ఉద్యోగం, దళితులకి మూడెకరరాల భూమి, దళిత సీఎం అని అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజక వర్గ





అభివృద్ధిని మర్చిపోయారని తెలియజేసారు. ఈసారి ఎన్నికలలో అభివృద్ధి చేసే వాళ్లకి మాత్రమే అవకాశం ఇవ్వాలని, ఆ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే



అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని సంపత్ గౌడ్, శాగంటి రామ్ చందర్, వడ్లోజు రాజయ్య కాంగ్రెస్ లో చేరగా వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం రాయగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీపీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్, టీపీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి రవికుమార్, భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, ముఖ్య పార్టీ నాయకులు, మండల ఇంచార్జులు, మండల సీనియర్ నాయకులు, మహిళ విభాగం సభ్యులు, యువజన విభాగం నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చిట్యాల, నవంబర్ 11(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణానికి చెందిన 3 & 12 వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు రేముడాల ఆనంద్, వల్లపు హరికృష్ణ, ఎంపాల సత్తయ్య, రేముడాల చిన్నగట్టయ్య, బక్కతట్ల శ్రీనివాస్, మే0డే యాదయ్య, రేముడాల లింగయ్య, ముక్కాముల ఎల్లయ్య , జటంగి శ్రీనివాస్, మెండే శీను, రేముడాల కృష్ణ , కొత్తకొండ శంకర్, కోటగిరి రవి ,కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి 12వ వార్డు కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, సాగర్ల గోవర్ధన్, ఏళ్ల మల్లేశం, రేముడాల యాదయ్య, జడల ఎల్లయ్య, జడల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే చిరుమర్తికి సంపూర్ణ మద్దతు



**చిట్యాల, నవంబర్ 11(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణానికి చెందిన లారీ అసోసియేషన్ సభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే చిరుమర్తికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని తెలిపారు అనంతరం చిట్యాల పట్టణానికి చెందిన కాశీ బ్రాహ్మణుల కులస్థులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బానవత్ సురేష్,శ్రీకాంత్,సాయి,రాజు తదతరులు ఉన్నారు. రామన్న పేట మండలం కొమ్మయి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలోతండు కిరణ్, మన్నెం అశోక్ రెడ్డి,ఎర్రా కిరణ్, శ్యామల గణేష్, ఏలూరి మాచ్యగిరి,బెల్లి నాగరాజు తదితరులు ఉన్నారు. రామన్న పేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పేదల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి..!

**- బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు**

**మిర్యాలగూడ నవంబర్ 11 (మనం న్యూస్)** : పేదల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్, రంగ్రీజ్ బజార్, ముత్తిరెడ్డి కుంట, వినోభా నగర్, రెడ్డి కాలనీ, మెయిన్ బజార్, అశోక్ నగర్, గాయత్రి నగర్, బాపూజీ నగర్‌లో ప్రగతి యాత్ర నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోట్ల రూపాయల నిధులు తెచ్చి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. తనకు ఓట్లు వేసి హ్యాట్రిక్ విజయం అందించి అభివృద్ధి కొనసాగింపుకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా వేములపల్లి మండల ముఖ్య నేతలతో సమావేశమయ్యారు.గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని



కోరారు. అనంతరం బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ మేదరి (మహేంద్ర) సంఘంతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. తమ దృష్టికి తెచ్చిన సమస్యలను బీఆర్ ఎస్ అభ్యర్థి భాస్కరరావు ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. జేసీబీ యూనియన్ నేతలను ఆహ్వానించారు. యువతకు స్వయం ఉపాధికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బీఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు పత్తిపాటి నవాబ్, దినేష్, అయోధ్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మీసాల జగదీష్, తదితరులున్నారు.

## పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ



**హాలియా నవంబర్ 11 (మనం న్యూస్)** నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం.... హాలియా పట్టణం.... 2వ వార్డ్, మిర్యాలగూడ రోడ్ నందు.... సీనియర్ పాత్రికేయులు, వెలుగు దినపత్రిక విలేకరి, వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి గారి తండ్రి వద్ధి రెడ్డి నారాయణ రెడ్డి గారు ఈరోజు తెల్లవారుజామున గుండె పోటుతో మరణించారు. వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి,పులా మాలలు వేసి నివాళులు అర్పించిన.... లిబినల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి గారు.బిలి నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ గారితో...... అనుముల యం.పి.పి సుమతి పురుషోత్తం,మాజీ యం.పి.పి అల్లి పెద్ది రాజు యాదవ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ బెడుదురి వెంకట్ రెడ్డి, హజరి గూడెం ఉప సర్పంచ్ జలీల్,జిల్లా మైనార్టీ నాయకులు అంజాద్,అనుముల మండల ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ,మూడవ వార్డ్ బి.ఆర్.యస్ పార్టీ ఇంచార్జి రావుల పాటి ఎల్లయ్య,సి.కె యూత్ అధ్యక్షుడు బండి రమేష్,అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్, కామిరెడ్డి ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలతో రైతులను మోసం చేస్తున్న ఫెర్టిలైజర్స్ యాజమాన్యం

**-సరైన దిగుబడి రాక లబోదిబోమంటున్న రైతులు**
**-గత్యంతరం లేక రోడ్డుపై బైఠాయించిన బాధ్యత రైతులు**
**-ఇలాంటి ఫెర్టిలైజర్ షాపులను తక్షణమే సంబంధిత అధికారులు సీజ్ చేయాలని రైతులు ఆందోళన**






**కోదాడ,నవంబర్ 11మనం న్యూస్:** కోదాడ పట్టణంలోని ఫెర్టిలైజర్స్ షాపుల యాజమాన్యం కల్తీ విత్తనాలు కల్తీ మందులతో రైతుల్ని మోసం చేస్తున్నారని రైతులు పట్టణ రహదారిపై ఆందోళనకు దిగారు. శనివారం కోదాడ పట్టణంలోని లక్ష్మీ గణపతి ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్ మర్చంట్ షాపు ముందు కోదాడ మండల పరిధి లోని కూచిపూడి తండా, రామాంజనేయ తండా, కూచిపూడి, చిలుకూరు మండల పరిధిలోని దూదియా తండా గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించారు. పట్టణంలో ట్రాఫిక్ స్తంభించడంతో స్థానిక పోలీసులు వచ్చి రైతుల సమస్యను తెలుసుకుని సంబంధిత ఫెర్టిలైజర్స్ యాజమాన్యంతో మాట్లాడదామని రైతులకు హామీ ఇవ్వడంతో వాళ్లు ధర్నాను విరమించుకొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి ఎకరాకు వేల రూపాయలు పెట్టుబడితో దుక్కులు దున్ని విత్తనాలు కొనుగోలు చేసి విత్తితే... తీరా పంట చేతికి వచ్చే టైం కు వరి కంకులు రాకుండా ఏపుగా పెరిగి.. కనీసం పొట్ట చేతికొచ్చే దశలో కంకి ఏర్పడకపోవడంతో నకిలీ విత్తనాలుగా గుర్తించాలమని వచ్చిన కంకులు మొత్తం పూర్తి తాలుగా ఏర్పడి నాలుగు అడుగుల మేర వరి పెరగడంతో కన్నీరు మున్నీరయ్యావని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత నకిలీ విత్తనాలు మాకు అమ్మిన చంద్రకళ ఫెర్టిలైజర్స్, రాజ్యలక్ష్మి ఫెర్టిలైజర్స్ దుకాణం దగ్గరికి వచ్చి అడగగా వారు మాకు ఇచ్చింది లక్ష్మీ గణపతి ఫెర్టిలైజర్స్ అని మమ్మల్ని ఆ షాపు వద్దకు తీసుకువెళ్లారు. షాపు యజమాని పట్టించుకోకపోవడంతో రాస్తారోకో చేశామని.. ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాల అమ్మిన ఫెర్టిలైజర్ షాపులను తక్షణమే సంబంధిత అధికారులు సీజ్ చేయాలని అన్నారు. ఈ ధర్నాలో కూచిపూడి తండాకు చెందిన బాదావత్ హాజీ నాయక్, బాదావత్ భాస్కరరావు, బాదావత్ బాలు, జరుకుల విజయుడు, బాదావత్ బాలరాజు, రామాం జనేయ తండా రైతులు బాదావత్ కౌసల్య, లకావత్ శ్రీను, కుర్ర తేజ, కూచిపూడి రైతులు సన్నిదాని రమణ, కొండ గోపి, నాగేశ్వరరావు, దూదియా తండా రైతులు చందు, సీతారాం, రైతులు పాల్గొన్నారు

# బొర్రాయి పాలెంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ఇంటింటికి ప్రచారంలో బిట్టు రవి



**త్రిపురారం నవంబర్ 11మనం న్యూస్:** ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్ ఆరోపించారు. శనివారం బొర్రాయిపాలెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జై వీర్‌రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉన్నదన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును ఇవ్వనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం, గృహ జ్యోతి, యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ,,5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ,,4 వేల చేయూత ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**నిరుద్యోగులకు మొండి చేయి**

నిరుద్యోగ విద్యార్థి యువకులకు ఉద్యోగాలు కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో నోటిఫికేషన్లు వేస్తూ రద్దు చేస్తూ యువకులను తీవ్రంగా మానసిక ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ఉద్యోగాలు వస్తాయని ఆశతో లక్షల రూపాయలు పెట్టి కోచింగ్ తీసుకుని ఆ అప్పులు తీర్చలేక నిరుద్యోగులు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ రద్దుతో ఉద్యోగాలు లేక కూలీలుగా మారుతున్నారని, మరికొంతమంది మద్యంకు బానిసై జీవితాలను విచ్ఛినం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై నిరుద్యోగులు, విద్యార్థులు, యువకులు వారి తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క సైదయ్య , గద్దల ధనంజయ, ఆలంపల్లి వెంకటేశ్వర్లు, దానవత్ పాండు దానవత్ మోయిన్ నాయక్, మొండి కత్తి అంజయ్య, మొండి కత్తి సీద్దు ,పెండెం కాటయ్య, పెండెం వెంకటయ్య, కలకొండ లక్ష్మయ్య, కలకొండ రామకృష్ణ, మొండి కత్తి అన్నపూర్ణ, నిరసన మెట్ల రావులమ్మ, నక్క జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ కమిటీని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే



**నాగార్జునసాగర్ నవంబర్ 11 మనం న్యూస్:** బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్ గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు బూత్ లెవల్ కమిటీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నందికొండ మున్సిపాలిటీ పరిధి లో శనివారం బూత్ లెవల్ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనితో రెండో సారి విజయం సాధించాలని పటిష్టమైన ప్రణాళికతో సిట్టింగ్ ఎమ్మెల్యే, నోముల భగత్ అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే ప్రతి 100ఓట్లకు కమిటీ వేసి బూత్ లీడర్ ను నియమించుకోవాలని కౌన్సిలర్లను ఆదేశించారు . వార్డు లలోని క్రియాశీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీలు వేయడానికి సంబంధిత వ్యక్తులను ఇన్ చార్జిగా నియమించాలని అన్నారు. కౌన్సిలర్లు వార్డుల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి బూత్ స్థాయి లీడర్ ని నియమించి ఆ బూత్ స్థాయి లీడర్ ఎప్పటికప్పుడు ఓటర్లను అన్ని విధాలుగా బి ఆర్ ఎస్ కు ఓటు వేసేలా చూడడం, ఎన్నికల్లో ఓట్లు చీలిపోకుండా చూడాలని కౌన్సిలర్లకు బాధ్యతను అప్పగించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీలు ఎప్పటికప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని పనిని నాలుగు సంవత్సరాల లో ఎమ్మెల్యే గా తను చేసి చూపించానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్, కౌన్సిలర్లు వీరే కార్ రమేష్ జి మంగుతా నాయక్, నాగ శిరీష మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# గడప గడపకు బిఆర్ఎస్...

**- ఎమ్మెల్యేగా మా నాన్నను గెలిపించి ఆశీర్వదించండి: పైళ్ల మన్విత రెడ్డి**



**భువనగిరి, నవంబర్ 11 (మనం న్యూస్):** శాసనసభ ఎన్నికల్లో భాగంగా శనివారం భువనగిరి 10 మరియు 26వ వార్డుల్లో గడప గడపకి టిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించమని పైళ్ల శేఖర్ రెడ్డి కుమార్తె పైళ్ల మన్విత రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన అంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కంచర్ల నిర్మల శ్రీధర్ రెడ్డి, బింగి నరేష్, శీలం క్రాంతి, కంచనపల్లి నర్సింగ్ రావు, దండు కృష్ణ, అఖిల్, మరియు యువజన సంఘం అధ్యక్షుడు పెంట నితీష్, నాగారం సూరజ్, శివ, శ్రీను, అజయ్, శ్రవణ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లిలో గొంగిడి సునీత కూతురు ప్రచారం

**- మా అమ్మ గొంగిడి సునీతను మూడవసారి గెలిపించండ**



**యాదగిరిగుట్ట, నవంబర్ 11 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత కూతురు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శమని గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అన్నారు. మా అమ్మకు ఓటు వేసి ముచ్చటగా మూడవసారి గెలిపించాలని మహిళలను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరే యాదగిరి గౌడ్, పెళ్లి మేలు శ్రీధర్ గౌడ్, పేర బోయిన సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు ముక్కెర్ల అండాలు, ముక్కెర్ల సతీష్ , శివకుమార్ గౌడ్, పాండవుల భాస్కర్, బండి వాసు, దండబోయిన వీరేష్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ప్రభుత్వానికి పాతరేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్‌రెడ్డిని గెలిపించాలి



**వలిగొండ, నవంబర్ 11 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో అవినీతి బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి పాతరేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని అనిల్ కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మండలంలోని జాలు కాలువ తదితర గ్రామాల్లో అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని ఈ ఎన్నికల్లో కెసిఆర్ ను సాగనంపడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. స్థానికుడైన కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం వెంకట పాపిరెడ్డి, కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభకు తరలిన ఎంఆర్‌పిఎస్ నాయకులు



**దామరచర్ల నవంబర్ 11 (మనం న్యూస్ ):**విశ్వరూప మహాసభకు తరలిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు. గత 29 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాయని ఇకనైనా బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందాల శంబయ్య,ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే విశ్వరూప మహా సభకు మండల వ్యాప్తంగా మాదిగలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వరూప మహాసభ పేరుతో జరిగే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటున్నారని అన్నారు. రానున్న శీతాకాల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టేందుకు బిజెపి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు ఈ సభను విజయవంతం చేసేందుకు తరలి వెళ్ళినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పరంగి అశోక్, మిడతపల్లి కార్తీక్, పాత కోటి గోపి, పరంగి రమేష్,సుమన్ సైదులు, నక్క సైదులు, లాయర్ సైదులు, పరంగి వెంకటేశ్వర్లు,పోలేపల్లి పున్నయ్య,తిరపయ్య, గురువయ్య, ఏసు తదితరులు ఉన్నారు.

## వేముల వీరేశం గెలుపు కొరకు తనయుడి ప్రచారం



**చిట్యాల, నవంబర్ 11(మనం న్యూస్ ):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో తండ్రి వేముల వీరేశం గెలుపు కొరకు తనయుడు వేముల విపుల్ కుమార్ (సన్నీ ) ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు చికిలం మెట్ల సైదులు ఆధ్వర్యంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి బొడ్రాయి మరియు హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తన తండ్రి వేముల వీరేశమును అధిక మెజార్టీతో గెలిపించాలని తనయుడు ప్రచారం నిర్వహించాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ, కరోనా కష్ట కాలంలో తన తండ్రి అందించిన సేవలను గ్రామ ప్రజలకు వివరిస్తూ, ఈసారి అవకాశం కల్పించాలని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఓటు వేసి గెలిపించాలని గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వెళ్ళాంల గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జోగు చంద్రమౌళి తండ్రి పరమపదించిన సందర్భంగా వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సొంతగూటికి చేరిన కాంగ్రెస్ నాయకులు



**వలిగొండ, నవంబర్ 11 (మనం న్యూస్):** మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరగా శనివారం తిరిగి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కుంభం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై అభిమానంతో రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను చూసి తిరిగి పార్టీలో చేరామని తెలిపారు. పార్టీలో చేరిన వారు మీసాల ముత్యాలు, కందటి మల్లారెడ్డి, మీసాల నరసింహ, మంద మత్స్యగిరి, మంద ముత్తయ్య, బండ లింగస్వామి, మంద నరసింహ, మంద చిన్న నరసింహ, బత్తుల బిక్షం, మంద స్వామి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మండల కన్వీనర్ గరిసె రవి, గ్రామ శాఖ అధ్యక్షులు సుధగాని నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి..!

**- మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**





**మిర్యాలగూడ నవంబర్ 11 (మనం న్యూస్) :** ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు కార్యకర్తల సమావేశానికి చీఫ్ గెస్ట్ గా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులను ఏకతాటి పై రావడం అద్వితీయమన్నారు. బత్తుల లక్ష్మారెడ్డి కంటే ముందు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ వెంట ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సీనియర్ లీడర్లు ఉన్నారని బత్తుల లక్ష్మారెడ్డికి పార్టీ ఆదేశాల మేరకు ఒక్క కార్యకర్త సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడారు. పెద్దలు జానారెడ్డి తో పాటు డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఇతర లీడర్ల ఆశీర్వాదం, దయతో కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్ ను తనకు కేటాయించిందన్నారు. పార్టీలోని ప్రతి ఒక్కరిని కలుపుకపోయి పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పగిడి రామలింగ యాదవ్, కృష్ణయ్య, స్థానిక లీడర్లు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు ఒక్క అవకాశం ఇవ్వండి



**- బీర్ల అనిత**

**- కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

**- యాదగిరిగుట్టలో ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ**

**యాదగిరిగుట్ట, నవంబర్ 11 (మనం న్యూస్)** ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నేనున్నా అంటూ వారికి భరోసానిస్తూ ఆర్థిక సహాయాన్ని చేస్తూ వారికి అండగా ఉండేటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ప్రజలను కోరారు. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రతి మున్సిపల్ వార్డులో తిరుగుతూ బీర్ల ఐలయ్య కు ఒక అవకాశం ఇవ్వాలని అవకాశం ఇస్తే యాదగిరిగుట్ట అభివృద్ధిలో ముందుకు వెళు తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు మహిళలకు వివరిస్తూ వారికి అర్థమయ్యేట్లు చెబుతూ కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని ఒక్క మారు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు.బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతోమంది పేదలకు ఎన్నో గ్రామాలలో స్వచ్ఛందంగా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు సాధక బాధకాల్లో ప్రజలకు అండగా ఉంటూ ఆర్థిక సహాయం చేస్తూ ప్రజల మధ్యనే ఉంటూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని కాపాడుకుంటూ పార్టీ కోసం బీర్ల ఐలయ్యే పని చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బంధారపు భిక్షపతి గౌడ్ ,కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్, సలీం, ఇంకపల్లి అరుణ్ మూడ నరసింహ ,రామ్ చందర్ ,గుండ్లపల్లి నరసింహ పాల్గొన్నారు.

## పడాల ఇంటింటి ప్రచారం



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 11 (మనం న్యూస్):** ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలోని రహీమ్ ఖాన్ పేట, కపురాయిపల్లి, టీ.రేపాక, ఉప్పలపాడు, పారుపల్లి, పల్లెపాడు, కొరటికల్ గ్రామాలలో శనివారం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఆలేరులో అభివృద్ధి శూన్యమని తెలిపారు. నీళ్లు, నిధులు నియామకాలు ఉద్యోగాలు అందజేయ డంలో టిఆర్ఎస్ పార్టీ విఫలమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ పార్టీ ఇస్తుందని చెప్పుకోవ డం సిగ్గుచేటు అని అన్నారు. ఆలేరులో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని రోడ్లు విద్యావ్యవస్థ వైద్య వ్యవస్థ ఎలాంటి మార్పు లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ మారాలంటే అది బిజెపి తోటే సాధ్యమవుతుందన్నారు. బిజెపి అధికారంలో కొస్తే ఉచిత విద్య ఉచిత వైద్యం అందుబాటు లోకి తీసుకొస్తామని తెలిపారు. తెలంగాణను కెసిఆర్ కుటుంబం దోచుకుం టుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, కుమారస్వామి, సత్యనారాయణ, అబ్బయ్య, బిక్షపతి, పరశు రాములు, ఉదయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి వనిత రెడ్డి ప్రచారం





**వలిగొండ, నవంబర్ 11 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పైళ్ళ వనిత రెడ్డి శనివారం వలిగొండ మండలంలోని అప్పారెడ్డి పల్లితో పాటు పలు గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరు ఆలోచించి మరోసారి శేఖర్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు. అదేవిధంగా ఏనాడు కూడా ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రతిపక్ష పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మూడవసారి కూడా రాష్ట్రంలో వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని మరోసారి శేఖర్ రెడ్డికి అవకాశం ఇచ్చి మంచి మెజార్టీతో గెలిపించాలని వనిత రెడ్డి కోరారు. అదేవిధంగా వలిగొండ మండల కేంద్రంలోని 254 బూతులో బి ఆర్ ఎస్ నాయకులు సత్యనారాయణ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినీ నటుడు చంద్రమోహన్ మృతి పట్ల గుత్తా సుకెందరరెడ్డి సంతాపం



**నల్గొండ- నవంబర్ 11( మనం న్యూస్)** ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్ మృతి పట్ల తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విలక్షణమైన నటనతో తెలుగు సినీ ప్రేక్షకులను అలరించిన చంద్రమోహన్ గారి మృతి తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటని ఆయన అన్నారు. చంద్రమోహన్ గారి కుటుంబ సభ్యులకు , తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# ఉమ్మడి జిల్లాలో ముగిసిన నామినేషన్ల ఘట్టం

**-12 నియోజకవర్గాల్లో 410 మంది అభ్యర్థులు**

**- ఈనెల 13 వరకు నామినేషన్ పరిశీలన, 15న ఉపసంహారణ**

**- రెబల్స్ను భుజగించే ప్రయత్నంలో వివిధ పార్టీల నాయకులు**



నామినేషన్ వేస్తున్న భూపాల్ రెడి ( ఫైల్ )

**నల్గొండ నవంబర్ 11 (మనం న్యూస్ )** అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ ఘట్టం ముగిసింది. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు సైతం పోటీపడి నామినేషన్లు దాఖలు చేశారు. జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో భువనగిరిలో 29 మంది అభ్యర్థులు 44 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఆలేరు లో 31 మంది అభ్యర్థులు 49 సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. నల్గొండలో 39 మంది అభ్యర్థులు 72 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. మునుగోడులో 51 మంది అభ్యర్థులు 90 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. దేవరకొండలో 18 మంది అభ్యర్థులు 34 సేట్ల నామినేషన్ దాఖలు చేశారు. నాగార్జునసాగర్ లో 28 మంది అభ్యర్థులు 57 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నకిరేకల్ లో 33 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. మిర్యాలగూడ లో 45 మంది అభ్యర్థులు 79 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. సూర్యాపేటలో 35 మంది అభ్యర్థులు 45 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. తుంగతుర్తి లో 20 మంది అభ్యర్థులు 21 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కోదాడలో 26 మంది అభ్యర్థులు 27 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. హుజూర్నగర్ లో 32 మంది అభ్యర్థులు 45 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 387 మంది అభ్యర్థులు 615 సీట్ల నామినేషన్లను దాఖలు చేశారు.

**-నామినేషన్ పరిశీలన13 వరకు,15 వరకు ఉపసంహారణ**

నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10వ తేదీతో ముగిసింది. ఈనెల 13 వరకు నామినేషన్ల పరిశీలన ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఈనెల 15 వరకు నామినేషన్ల ఉపసంహారణ ఉంటుంది. దీంతో ఇప్పటి నుండే ప్రధాన పార్టీలు తమకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరెవరు నామినేషన్లు వేశారో వారిని భుజగించే పనిలో పడ్డారు. నామినేషన్ల ఉపసంహారణ తర్వాత అభ్యర్థులకు గుర్తులను కేటాయించనున్నారు. ఈసారి బిజెపి, కాంగ్రెస్, బహుజన సమాజ్ పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, సిపిఎం పార్టీలతో పాటు ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా భారీగా నామినేషన్లు దాఖలు చేశారు.

# కల్లుగీత కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన 5 హామీలు ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలి

**-ఓట్లు అడిగే రాజకీయ పార్టీలు మాకు ఐదు గ్యారంటీలు ఇవ్వాలి కల్లుగీత కార్మిక సంఘం**




**నల్గొండ నవంబర్ 11 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి కెసిఆర్, ఆర్థిక మంత్రి హరీష్ రావు, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ గారు,ఎక్సైజ్ మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ గారు వివిధ సందర్భాల్లో జరిగిన సభలలో గీత కార్మికులకు ఐదు హామీలు ఇచ్చారు. వాటిలో ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదు. వృత్తిలో ప్రమాద నివారణకు చర్యలు తీసుకుంటామని, సేఫ్టీ మోకులు ఇస్తామన్నారు.గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామన్నారు. గీతన్న భీమా అమలు చేస్తామన్నారు. కులవృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ఒదిస్తామన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 100 కోట్లు కేటాయించి ఖర్చు చేస్తామన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం అనేకసార్లు వారికి వినతి పత్రాలు ఇచ్చాము. వేలాది మందితో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు, ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలు నిర్వహించాము. అయినా వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదు. ఇప్పుడు ఎన్నికల సందర్భంగా నైనా ఎందుకు ఇవ్వలేకపో యారో సమాధానం చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేస్తున్నాం.రాబోయే ఎన్నికలలో ఓట్లు అడిగే రాజకీయ పార్టీలు మాకు ఈ ఐదు గ్యారంటీలు ఇవ్వాలి.రాష్ట్ర బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి. టాడి కార్పొరేషన్ ని బలోపేతం చేయాలి.కల్లు షాపు ఉన్న ప్రతి గ్రామానికి చెట్ల పెంపకం కొరకు 5 ఎకరాల భూమి, కల్లుకు మార్కెట్ , నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. వృత్తిలో ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలి. సేఫ్టీ మోకులు ఇవ్వాలి.సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి.ఎక్స్ గ్రేషియా పది లక్షలకు పెంచాలి. గీతన్న భీమా అమలు చేయాలి. ఏజెన్సీ ఏరియాలో సొసైటీలు పునరుద్ధరించాలి వారికి ఈ పథకాలు వర్తింపజేయాలి.

# పోస్టర్ ఆవిష్కరణ



**చింతపల్లి నవంబర్ 11 (మనం న్యూస్):** చింతపల్లి మండలం, తీదేడు(వెంకటంపేట) గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి హనుమన్ మలధారణ కార్యక్రమం పోస్టర్లను శనివారము తీదేడు గ్రామంలో రామాలయం వద్ద తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి ఏకుల రవి కుమార్ గురు స్వాములు భక్తులు గోడ పత్రికలను,పోస్టర్లను విడుదలచేసి ఆవిష్కరించారు. మలధారణ కార్యక్రమం తేదీ:14-11-2023 నుంచి 17-11-2023 వరకు కార్యక్రమం నిర్వహించను న్నారు. తీదేడు గ్రామంలో హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి ఏకుల రవికుమార్,దాసరి శ్రీనివాస్ యాదవ్, కొరివి యాదగిరి, కలగొని రాజశేఖర్ గౌడ్,బొడ్డు ఆంజనేయులు,ఐతమోని మల్లయ్య,శివర్ల కృష్ణ, మర్ల కొండల్,మునగాల అశోక్ చారి,వలమోని వెంకటయ్య, మొరుపోజు రాజు,కొన్రెడ్డి సోమలింగం,మాదగోని కృష్ణ, గంటే ల ఆంజనేయులు, దాసరి మల్లయ్య,ఐతమోని ముత్యం,మొరుపోజు కేశవ చారి,సందే దేవయ్య ,గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



**చింతపల్లి నవంబర్ 11 (మనం న్యూస్):** దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపును ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వేంకటేశ్వరనగర్(మాల్) లో శనివారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు బాదేపల్లి పులిరాజు గౌడ్, మాస భాస్కర్, ఆకుతోట నరసింహా, నాగరాజు, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ప్రత్యర్థులు



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 11 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం టీ రేపాక గ్రామంలో బిజెపి ప్రచారంలో భాగంగా పడాల శ్రీనివాస్ నిర్వహిస్తున్న ర్యాలీకి ఎదురుగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య ను పడాల శ్రీనివాస్ ఓటు అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థులు బీర్ల ఐలయ్య, పడాల శ్రీనివాస్ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకోవడం ప్రజలు చోద్యంగా చూశారు.

## "తాటికోల్ గ్రామంలో కాంగ్రెస్ కాళీ" కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్



**చింతపల్లి నవంబర్ 11(మనం న్యూస్):** దేవరకొండ మండలం తాటికొల్ గ్రామానికి చెందిన లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చలమల్ల విజయ్ తోపాటు 400కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి లగలి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,వాడిత్య రమేష్,నేనావత్ కిషన్,జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు TVN రెడ్డి,ఉపాధ్యక్షులు బొడ్డు గోపాల్ గౌడ్,పల్స కటం గౌడ్,సత్యనారాయణ గౌడ్,తదితరులు ఉన్నారు.